నాణ్యమైన భోజనం అందించాలి : కలెక్టర్

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

చిట్యాల, డిసెంబర్ 17 : మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. మంగళవారం ఆయన మండలకేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలను అదన కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీవో మంగీలాల్‌తో కలిసి తనిఖీ చేశారు. డైనింగ్ హాల్ పరిశుభ్రత, కూరగాయల నాణ్యత, వంటలను పరిశీలించారు. విద్యార్థులకు ఇస్తున్న ఆహారం, విద్యా సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. విద్యార్థులు ఆరోగ్య సమస్యలకు లోనుకాకుండా వైద్య సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో చెత్త, పిచ్చి మొక్కలు తొలగించేందుకు సహకరించాలని ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి కలెక్టర్‌కు విన్నవించగా సానుకూలంగా స్పందించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. తహసీల్దార్ హేమ, ఎంపీడీవో జయశ్రీ, ఆర్ఐ రాజు పాల్గొన్నారు.

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం : కలెక్టర్ దివాకర

మాట్లాడుతున్న కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్, డిసెంబర్ 17 : క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ గొప్ప క్రీడాకారులుగా ఎదగాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. మంగళవారం మండలంలోని జాకారం గ్రామంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలను నిర్వహించగా కలెక్టర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా క్రీడల అధికారి తుల రవితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యతోపాటు క్రీడలలో రాణించినప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు ఎంపీడీవో రామకృష్ణ, పీడీ మల్లయ్య, పీఈటీ వేణు, మిగతా మండలాల ఎంపీడీవోలు, పీటీలు, తొమ్మిది మండలాల క్రీడాకారులు పాల్గొన్నారు.

రెండో రోజూ సీఎం కప్ క్రీడలు

కృష్ణకాలనీ, డిసెంబర్ 17 : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో మంగళవార సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడలు ముమ్మరంగా కొనసాగాయి. రెండో రోజు బాల బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో అథ్లెటిక్స్, పుట్ బాల్, చెస్, హాకీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎస్‌వో చిర్ర రఘు మాట్లాడుతూ రెండు రోజులుగా అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నామని, అన్ని మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించామన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పాల్గొననున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీవైఎస్ కార్యాలయ సిబ్బంది సాగర్, జిల్లాలోని బీఈడీ, పీఈటీలు రమేశ్, రాజన్న, సాంబమూర్తి, నిరుపటి అజయ్ పాల్గొన్నారు.

నిరుపేద మహిళకు ఆర్థిక సాయం

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 17 : ఆసుపత్రిలో చికిత్స పొందుచున్న నిరుపేద మహిళకు జయశంకర్ ఫౌండేషన్ సభ్యులు అండగా నిలిచిచారు. భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామ పరిధి మంజునాయక్ తండాకు చెందిన బానోత్ చందన భూమి కౌలుకు తీసుకొని అప్పు చేసి వ్యవసాయం చేసింది. పంటలు సరిగా పండకపోవడంతో అప్పు ఇచ్చిన వారు ఇబ్బంది పెట్టడంతో గడ్డి మందు తాగి చావు, బతుకుల మధ్య దవాఖానలో చికిత్స పొందుతున్నది. వైద్య ఖర్చులకు కుటుంబ సభ్యులు దాతల సహకారం కోరారు. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మంగళవారం చందన ఇంటికి వెళ్లి రూ.5వేలు అందజేశారు. ఆయన వెంట ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సాంబరాతి పోషన్న, యూత్ ఇన్‌చార్జి చింతకింది రాజు, జిల్లా కన్వీనర్ బోనాల మధు, సభ్యులు ఉన్నారు.

'రుణ మాఫీ అంతా బూటకం'

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కాటారం, డిసెంబర్ 17 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నాల్గో విడుత రుణ మాఫీ చేశామని చెప్పడం అంతా బూటకమని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మండలకేంద్రంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసగించిందన్నారు. ప్రభుత్వం మాటలు నమ్మి రైతులు ఇప్పటికీ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం నాల్గో విడుత రుణ మాఫీకి సంబంధించి డబ్బులను వెంటనే రైతుల అకౌంట్‌లో జమ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు రామిళ్ల కిరణ్, నరివెద్ది శ్రీనివాస్, జక్కు శ్రావణ్ పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్‌హెచ్ నాలుగులేన్ల పనులు

జగన్నాథపురంలో చెట్లు, దుకాణాలను తొలగిస్తున్న అధికారులు

దూలపురం నుంచి సుందరయ్యకాలనీ వరకు ఒకవైపు తవ్విన రహదారి

వాజేడు, డిసెంబర్ 17 : మండలంలోని జగన్నాథపురం గ్రామశివారులోని వైజంక్షన్ నుంచి చెరుకూరు గ్రామం వరకు 10కిలోమీటర్ల మేర జాతీయ రహదారి నాలుగు లేన్ల రహదారి విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. జగన్నాథపురం వైజంక్షన్ నుంచి జగన్నాథపురం, రాజీవ్‌నగర్‌కాలనీ, పాయబట్ల, దూలపురం, సుందరయ్యకాలనీ, గుమ్మడిదొడ్డి, చీకుపల్లి, పెద్దగొల్లగూడెం, చెరుకూరు గ్రామాలకు రహదారికి ఇరువైపులా అడ్డుగా ఉన్న వృక్షాలతోపాటు చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారి షెడ్లను తొలగించారు. దీంతో చిరు వ్యాపారులు రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొంది. విస్తరణ వెడల్పులో సడలింపు ఇవ్వాలని కోరుతున్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సమస్యలు తీర్చలేని దద్దమ్మ రేవంత్

- అన్నదాతలకు బేడీలు వేయడం సిగ్గుచేటు
- లగచర్ల రైతులను విడుదల చేయాలి
- లేకపోతే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరుగనీయం
- ములుగు, భూపాలపల్లి జిల్లాల బీఆర్ఎస్ నాయకులు
- అంబేద్కర్ విగ్రహానికి వినతులు

భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కృష్ణకాలనీ/ ములుగు రూరల్/ గణపురం/ మొగుళ్లపల్లి/ ఏటూరునాగారం/ వెంకటాపురం (నూగూరు), డిసెంబర్ 17 : రైతుల సమస్యలు తీర్చలేని దద్దమ్మ సీఎం రేవంత్‌రెడ్డి అని, సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో లగచర్ల గ్రామ రైతులను అరెస్టు చేయించడం సిగ్గుచేటని ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రెండు జిల్లాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. భూపాలపల్లిలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాలతో అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్, జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి పార్టీ శ్రేణులు వినతిపత్రం అందజేశారు. ములుగు జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, గణపురంలో మండలఅధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి, మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు బలుగూరి తిరుపతిరావు, మాజీ జడ్పీటీసీ జోరుక సదయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో నాయకులు మాట్లాడారు. కొడంగల్‌లోని లగచర్ల గ్రామంలో తన అల్లుడి ఫార్మా కంపెనీ కోసం రైతుల భూములు లాక్కునేందుకు కుట్ర చేస్తే వారు తిరగబడ్డారన్నారు. దీంతో అన్నదాతలపై కేసులు పెట్టడమే కాకుండా, వారికి మద్దతు ఇచ్చిన తమ బీఆర్ఎస్ నాయకులపై సైతం కేసులు పెట్టి బేడీలు వేసి జైలుకు పంపించడం నీచమైన చర్య అన్నారు. పోలీసులతో వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం ఎంతవరకు న్యాయమన్నారు. జైలులో రైతులు అనారోగ్యం పాలైతే ఉగ్రవాదుల లాగా బేడీ లు వేసి ఆసుపత్రికి తీసుకువెళ్లడం సిగ్గుచేటన్నారు. సొంత నియోజకవర్గంలోని ఒక గ్రామాన్ని ఒప్పించలేని రేవంత్‌రెడ్డి, తెలంగాణను ఏవిధంగా పాలిస్తాడో తెలపాలన్నారు. ఇప్పటికైనా ప్రజల అవసరాలను తీర్చేలా ప్రజాపాలన కొనసాగించాలని, లేకుంటే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వమని హెచ్చరించారు. లగచర్ల గ్రామంలో గిరిజన రైతులపై పెట్టిన అక్రమంగా కేసులను ఎత్తివేసి, వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్దు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్, భూపాలపల్లి అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్, నాయకులు బండారి రవి, ఎండీ కరీం, చిన్నాల ప్రవీణ్‌కుమార్, జుమ్ములాల్, జనార్దన్‌రెడ్డి, కృష్ణమూర్తి, అశోక్, సతీశ్ కుమార్, మహేందర్, శ్రీకాంత్ పటేల్, కంపల్లి శేఖర్, ప్రేమ్‌కుమార్, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, నాయకులు ముడుతనపల్లి మోహన్, గడ్డమీది భాస్కర్, బల్లెట్ ఓదెలు, గజ్జి నగేశ్, అనుముల సురేశ్, భూక్యా జంపన్న, మోరె రాజయ్య, కనకం లింగమూర్తి, అంకూస్, రాజేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, గణపురం సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచులు నడిపెల్లి మధుసూదన్‌రావు, తోట మానసా శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మంద అశోక్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఎండీ రజియా, సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి, కోల రవి, బొప్పనపల్లి రాజయ్య, ఎండీ అంజద్, మండల మహిళా అధ్యక్షురాలు మేకల రజిత, గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లూరి శ్రీను, పొనగంటి విజయ, యూత్ నాయకులు ఈర్ల రాజు, కర్రె ప్రవీణ్, మామిడి రమణాకర్, మొగుళ్లపల్లి నాయకులు బెల్లంకొండ శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు నైనాకంటి ప్రభాకర్‌రెడ్డి, దానబోయిన రాములు, చెక్క శ్రీధర్, ముడుపు రవీందర్, దేవునూరి కుమార్, అన్నారెడ్డి జగ్గారావు, మహ్మద్ రహీం, రమేశ్, తూముల నరేందర్, మహ్మద్ యాకోబు, ఇంగ్లీ రాజు, కత్తి రాజు, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వావిలాల రాంబాబు, బీసీ సెల్ అధ్యక్షుడు బట్టు రమేశ్, ఏటూరునాగారం నాయకులు తుమ్మ మల్లారెడ్డి, సప్పిడి రాంనర్సయ్య, గండపెల్లి నర్సయ్య, కిశోర్, బూర వెంకన్న, దన్నపునేని కిరణ్, మందపల్లి చంద్రం, వావిలాల ముత్తయ్య, కిశోర్‌కుమార్, రాజేశ్, దేపాక శ్రీరాం, దడిగల లక్ష్మణ్, వెంకటాపురం(నూగూరు) మండల అధ్యక్షుడు గంపా రాంబాబు, నాయకులు వెల్పూరి లక్ష్మీనారాయణ, చిడెం రవికుమార్, డ్రా దామోదర్, జాగర శాంతమూర్తి, శివాజీ, పెనుమత్స మాదురి, జక్కుల సమ్మయ్య, ముడుంబా శ్రీనివాస్, గడ్డం వివేక కిరణ్ పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి : వినతిపత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ములుగులో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఏటూరునాగారంలో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

గణపురం: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

వెంకటాపురం(నూగూరు): అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అక్రమ దత్తత చట్ట రీత్యా నేరం

ములుగురూరల్, డిసెంబర్ 17 : అక్రమ దత్తత చట్ట రీత్యా నేరమని డీడబ్ల్యూవో కూచన శిరీష అన్నారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఐసీడీఎస్, సీడీపీవో, సూపర్‌వైజర్స్, మహిళా సాధికారత, భరోసా కేంద్రాల సిబ్బందికి దత్తత మార్గదర్శకాలపై డీసీపీవో ఓంకార్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించగా శిరీష పాల్గొని మాట్లాడారు. సీడీపీవోలు, సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో వెళ్లి అక్రమ దత్తత విధానాలను అరికట్టాలని అన్నారు. కాగా, డీసీపీవో ఓంకార్ 2023 దత్తత నూతన మార్గదర్శకాలను, రక్త సంబంధీకుల మధ్య దత్తత, స్టెప్ పేరెంట్ దత్తతలపై శిక్షణ ఇచ్చారు. బాలల పరిరక్షణ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ అక్రమ దత్తతకు పాల్పడిన వారికి 3యేళ్లు జైలు శిక్షతోపాటు రూ.లక్ష జరిమానా విధించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీడీపీవోలు ప్రేమలత, ధనలక్ష్మి, విజయలక్ష్మి, సూపర్‌వైజర్లు, డీసీపీయూ, ఓఆర్‌డబ్ల్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలి

తాడ్వాయి, డిసెంబర్ 17 : ఆస్పత్రిలో సరిపడా మందుల నిల్వలను ఉంచుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు ఆదేశించారు. తాడ్వాయి పీహెచ్‌సీ పరిదిలోని మేడారం సబ్ సెంటర్ నేషనల్ క్వాలిటీ ఎస్యురెన్స్ స్కీం కింద ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌గా ఎంపిక కావడంతో జాతీయ నాణ్యతా ప్రమాణాల సరిఫికెట్‌ను పొందడానికి చేయవలిసిన పనులతోపాటు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గదుల నిర్మాణంతోపాటు రికార్డులను పరిశీలించారు. మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లకు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలకు ఓరియంటేషన్ ట్రైనింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి, జిల్లా పిల్లల ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాల ప్రోగ్రాం ఆఫీసర్ రణధీర్, డీపీవో చిరంజీవి, జిల్లా క్వాలిటీ అధికారి శరత్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ శ్యామ్‌కుమార్, సూపర్‌వైజర్ సరస్వతిలతోపాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

బతుకమ్మ ఆడుతూ నిరసన

ములుగురూరల్, డిసెంబర్ 17 : ములుగు కలెక్టరేట్ సమీపంలో తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 8వ రోజుకు చేరింది. ఈ మేరకు ఉద్యోగులు బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చల్లా భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెందడానికి క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులకు తక్షణమే పే స్కేల్ ఇచ్చి రెగ్యులర్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్‌పాడ్యా, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేశ్, సమన్వయకర్తలు స్వాతి, అనిత, ప్రవీణ్, విష్ణు, తిరుపతి, స్వప్నలత, ప్రవీణ్, చిరంజీవి, విజయ్, దేవేందర్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ మృతి

మంగపేట, డిసెంబర్ 17 : కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగిన మహిళ మృతి చెందింది. ఎస్సై టీవీఆర్ సూరి కథనం ప్రకారం.. మల్లూరుకు చెందిన పూజారి కిశోర్‌కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం దుగినేపల్లికి చెందిన దివ్య(30)తో 12 ఏండ్ల క్రితం వివాహమైంది. కిశోర్ కొంతకాలంగా నిత్యం తాగుతూ భార్యతో గొడవ పడేవాడు. ఈ క్రమంలోనే ఈనెల 16న ఉదయం మద్యం తాగి ఇంటికి వచ్చాడు. దీంతో భార్య దివ్య మందలించడంతో కిశోర్ దుర్భాషలాడాడు. దీంతో మనస్తాపం చెందిన దివ్య ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి 10:30గంటలకు మృతి చెందింది. మృతురాలికి కొడుకు, కూతురు ఉన్నారు. దివ్య తండ్రి సాయిని రమణయ్య మంగళవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

జగన్నాథపురంలో ఇంటింటా మలేరియా సర్వే

మృతిచెందిన బాలుడి కుటుంబ సభ్యులకు వైద్యపరీక్షలు

పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి మధుకర్

వాజేడు, డిసెంబర్ 17 : మండలంలోని జగన్నాథపురం గ్రామంలో సోమవారం జ్వరం లక్షణాలతో బాలుడు మృతిచెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో వైద్యబృందం మంగళవారం ఇంటింటా మలేరియా సర్వే నిర్వహించారు. బాలుడి కుటుంబసభ్యులతోపాటు గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేసి రక్త నమూనాలు సేకరించారు. బాలుడి మృతికి సంబంధించి రిపోర్ట్స్ పరిశీలించారు. రెండు సార్లు బాలుడికి ఫిట్స్ రావడం వలన మృతి చెందాడా..? అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మురుగు కాలువల్లో దోమల మందు పిచికారీ చేయించడంతోపాటు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్స్ కోటిరెడ్డి, వెంకటరమణ, ఏఎన్ఎం సత్యనాగవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

అబద్ధాలతో కాలం వెల్లదీస్తున్న కాంగ్రెస్

కృష్ణకాలనీ, డిసెంబర్ 17 : ఆరు గ్యారెంటీలు, 66 మోసాలు, 420 అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ అబద్ధాలతోనే కాలయాపన చేస్తున్నదని నేతకాని మహర్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ గోమాసే అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధి సెగ్గంపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సంఖ్య జనాభా ప్రతిపాదికన సామాజిక న్యాయం జరగడానికి ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని, ఆ పూర్తి అధికారాలు 29 రాష్ట్రాలకు ఉన్నాయని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణపై తమ వైఖరేంటో చెప్పకపోవడం సరికాదన్నారు. జిల్లాకు చెందిన మంత్రి శ్రీధర్ బాబు మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉండి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా జిల్లా ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు. హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు చనిపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదో చెప్పాలన్నారు. హక్కుల సాధనకు నేతకాని కుల సోదరులం ఏకతాటిపైకి వచ్చి జేఏసీ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. సమావేశంలో నేతకాని కుల సంఘం నాయకులు చల్లూరి సమ్మయ్య, గోగుల మధన్‌మోహన్, ఆకుదారి సత్యనారాయణ, గుమాస భూమయ్య, బొతు రాజేశ్, దుర్గం అశోక్, దుర్గం భిక్షపతి, సర్వేశం పాల్గొన్నారు.

అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలి

మల్హర్, డిసెంబర్ 17 : ప్రతి దళిత కుటుంబానికి అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలని దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు నముండ్ల సంపత్, మహారాజ్ జిల్లా కమిటీ ముఖ్య నాయకులు జక్కు శ్రావణ్ డిమాండ్ చేశారు. మంగళవారం దివంగత మాజీ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహానికి వారు వినతిపత్రం ఇచ్చారు. శ్రీపాదరావు ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా, స్పీకర్‌గా పనిచేశారనీ, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు చెబుతున్నారనీ, ఆయన వారసుడిగా ప్రస్తుతం కీలక మంత్రి పదవిలో ఉన్న శ్రీధర్‌బాబు జోక్యం చేసుకొని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. మండల కన్వీనర్ నార రమేశ్, వేల్పుల వెంకటేశ్, లచ్చన్న, శంకర్, దామెర ముత్తయ్య, శనిగరం సురేశ్, గడ్డం సమ్మయ్య, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

కృష్ణకాలనీ, డిసెంబర్ 17: భూపాలపల్లి పట్టణంలోని గణేశ్‌కే లో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. రాజీవ్ నగర్ కాలనీకి చెందిన ఎండీ మంజూర్ అంబేద్కర్ కూడలి నుంచి ద్విచక్ర వాహనంపై బాంబులగడ్డ వైపునకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో గణేశ్‌కే వద్ద గోదావరిఖని వెళ్లే బస్సు ఆగి ఉండగా దాని పక్కనుంచి వెళ్తుండగా వెనుకాలే వచ్చిన లారీ బస్సును ఓవర్ టేక్ చేస్తుండగా బస్సుకు, లారీకి మధ్యలో బైక్ ఇరుక్కుపోయి మంజూర్ కాలికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే పట్టణంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేశ్ కుమార్ తెలిపారు.

సామాజిక భద్రత చేకూర్చే పథకం కావాలి

సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

భూపాలపల్లి రూరల్/ ములుగు రూరల్, డిసెంబర్ 17 : ఏకీకృత పెన్షన్ విధానం కేవలం కార్పొరేట్ల కడుపు నింపడానికి వచ్చింది తప్ప ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ అన్నారు. మంగళవారం భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ములుగు మండలం మల్లంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎండీ దిల్షాద్, ములుగు జిల్లా అధ్యక్షుడు అన్నవరం రవికాంతక, ప్రధాన కార్యదర్శి మంకిడి రవి తో కలిసి ఆయన డిసెంబర్ 22న వరంగల్‌లో జరగనున్న కాకతీ కదనభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర మంత్రివర్గం యూపీఎస్ విధానానికి ఆమోదం తెలిపిందని, ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ డిసెంబర్ 22న ఉద్యోగ ఉపాధ్యాయులతో వరంగల్ జిల్లా కేంద్రంగా భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సంఘ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం గోనె శ్రీనివాస్, రమేశ్, కోమల, చంద్రమౌళి, శైలజ, శిరీష, నైముద్దీన్, ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు దిలీప్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు వినాయక్, జిల్లా సెక్రటరీ నరేశ్, మీడియా ఇన్‌చార్జి సమ్మయ్య, సీపీఎస్ ఉద్యోగులు పత్తిరి శ్రీధర్, వీరస్వామి, సూరయ్య పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపులో స్టాక్ రిజిస్టర్లు పరిశీలిస్తున్న డీఏవో తేజోపతి

రైతులకు అందుబాటులో ఎరువులు

గోవిందరావుపేట, డిసెంబర్ 17 : ప్రస్తుత యాసంగి సీజన్‌కుగాను